# ఆంధ్రదేశంలో సామాజిక, సాంస్కృతిక, మత పరిస్థితులు..

**ఒకటో శతాబ్దం నుంచి 15వ శతాబ్దం మధ్య ఆంధ్రదేశంలో కనిపించే బృహత్ప లాయనుల, శాలంకాయనులు, ఆనంద గోత్రజులు, తూర్పు చాళుక్యులు, కాకతీయులు, విజయనగర రాజులు, రెడ్డి రాజులతో సహా కుతుబ్ షాహీల పాలననాటి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల పై అవగాహన అవసరం. అందుకోసం విద్యార్థులు అంశాల వారీగా చరిత్రను తెలుసుకోవాల్సిన ప్రాముఖ్యత ఎంతో ఉంది.**

## బృహత్పలాయనులు:

బృహత్పలాయన అనే పదం వంశం పేరును, గోత్రాన్ని తెలుపుతుంది. క్రీ.శ. 3వ శతాబ్ది ఉత్తరార్ధంలో కృష్ణానదికి ఉత్తరాన వీరి ప్రస్తావన కనిపిస్తోంది. వీరి రాజధాని కోడూరు. వంశ స్థాపకుడు జయవర్మ. ఇక్ష్వాకుల సామంతుడిగా వ్యవహరించిన ఈయన వారి పతనానంతరం పల్లవులను ఎదిరించి, స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. ఈ వంశచరిత్రను తెలుసుకోవడానికి జయవర్మ కాలంనాటి కొండముది శాసనం ప్రధానాధారం. ఇది ప్రాకృత భాషలో ఉంది. ఈ శాసనాన్ని రాయించడంలో 'బాపహానవర్మ' ప్రముఖపాత్ర వహించాడు. వర్మకు మహాతలవర, మహా సేనాపతి వంటి బిరుదులు ఉన్నాయి. నాటి కోడూరు మచిలీపట్నానికి దగ్గరలోని గూడూరు అని తెలుస్తుంది.

ఈ వంశంలో చరిత్రకందిన ఏకైక వ్యక్తి జయవర్మ. ఈయన సుమారుగా క్రీ.శ. 275–290 మధ్య 15 సంవత్సరాలపాటు పాలించినట్లు తెలుస్తుంది. కోడూరుహారంలోని పాంటూరు గ్రామాన్ని 8 మంది బ్రాహ్మణులకు దానంగా ఇచ్చిన ఘనత ఈయనిది. జయవర్మ ప్రస్తావన ఇక్ష్వాకుల కాలంనాటి నాగార్జునకొండ శాసనంలో కనిపిస్తుంది.

బృహత్పలాయనుల కాలంలో మచిలీపట్నానికి 24 కి.మీ. దూరంలోని ఘంటసాల ప్రముఖ ఓడరేవుగా, వ్యాపార కేంద్రంగా, సింహళాంధ్ర బౌద్ధులకు కూడలిగా వెలుగొందింది. మోసలపురం లేదా మోటుపల్లి మరొక రేవు. ఇక్కడి నుంచి నూలు, వజ్రాలు ఎగుమతి చేసేవారు. శాలంకాయనుల విజృంభణ వల్ల బృహత్పలాయన వంశం పతన మైందనే అభిప్రాయం ఉంది.

## ఆనంద గోత్రజులు:

ఆనంద గోత్రజ అనేపదం వంశాన్ని, గోత్రాన్ని తెలుపుతుంది. గుంటూరు మండలంలోని కందార పురం వీరి రాజధాని. క్రీ.శ. 290–610 మధ్య వీరి పాలన కొనసాగినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఆనంద మహర్షి వంశస్థులుగా వీరిని పేర్కొంటున్నారు. ఈ వంశ స్థాపకుడు కందారుడు. ఈయన నిర్మించిన నగరమే కందారపురం. ఇతని కాలానికి చెందిన శాసనమే 'చేజెర్ల శాసనం'. ఇది సంస్కృత భాషలో ఉంది. కందారుడు సుమారుగా క్రీ.శ. 290 నుంచి 325 వరకు పరిపాలించినట్లు తెలుస్తుంది. మొదట పల్లవుల సామంతుడిగా వ్యవహరించాడు. బౌద్ధ మతాభిమాభిమాని. పల్లవ శివస్కంధ వర్మ చేతిలో ఓడి, వైదిక మతాన్ని స్వీకరించాడు. ధాన్యకటక ప్రాంతాన్ని శాలంకాయన నందివర్మను ఓడించి ఆక్రమించాడు. చేజెర్ల కపోతేశ్వరాలయం ఇతని కాలంలో ప్రాచుర్యం పొందింది. వెణ్ణనాథ, త్రికూటాధిపతి అన్న బిరుదులు ఇతనివే. చేజెర్ల శాసనంలో ఈయనను సమ్యక్సంబుద్ధ అని వర్ణించారు. ధాన్యకటక యుద్ధంలో శాలంకాయులను ఓడించాడు. ఈ వంశానికి చెందిన మరొకరు అత్తివర్మ. ఈయన కాలంనాటి శాసనమే 'గోరంట్ల శాసనం'. సంస్కృత, ప్రాకృత భాషల మిశ్రమంగా దీనిపై రాశారు. ఇతని పాలనకాలం సుమారు క్రీ.శ. 335–380. ఇతడు వైదిక మతాభిమాని.

దామోదర వర్మ గురించి చెబుతున్న మరో శాసనం 'మట్టెంపాడు శాసనం'. ఈయన సుమారుగా క్రీ.శ. 380–425 మధ్య పాలించినట్లు చెప్పవచ్చు. కంగూరు గ్రామాన్ని 18 భాగాలుగా విభజించి 14 మంది బ్రాహ్మణులకు దానంగా ఇచ్చాడు. పై ముగ్గురు రాజుల గురించి తప్ప, ఈ వంశంలో మిగిలిన వారి ప్రస్తావన స్పష్టంగా లేదు. ఆనంద గోత్రజులు పల్లవుల పరిపాలన విధానాన్ని అవలంబించారు. మొదట బౌద్ధులు, కాలగమనంలో వైదిక మతాభిమానులయ్యారు. వీరి కాలంలో షోడష మహాదానాల (10 రకాల) ప్రస్తావన కనిపిస్తుంది. వీరి రాజభాష సంస్కృతం. వీరి కాలంలో దుర్గిలోని ఓంకేశ్వరాలయం ప్రాచుర్యం పొందింది. కోటప్పకొండ త్రికూటపర్వతంగా ప్రసిద్ధి గాంచింది. ఆనంద గోత్రజుల రాజలాంఛనం 'వృషభం'. విజయ కేతనం–గోలాంగులం (కోతి).

## శాలంకాయనులు:

శాతవాహనుల పతనానంతరం ఆంధ్రదేశాన్ని ఏలిన రాజవంశాలలో ఇది ఒకటి. వంశనామమే గోత్రనామం. గ్రీకు దేశానికి చెందిన టోలమీ వీరిని 'సంకలనాయిలు'గా వర్ణించాడు. శాలంకాయన అంటే 'నంది' అని అర్థం. వీరి రాజలాంఛనం 'వృషభం'. పితృభక్తులైన వీరు తమను తాము బప్ప భట్టారక పాదభక్తులమని చెప్పుకున్నారు. బప్ప అంటే తండ్రి అని అర్థం. ఈ వంశస్థులు తమ శాసనాలలో తాతలు, ముత్తాతల ప్రస్తావన తీసుకువచ్చారు. ఈ వంశస్థులు సుమారుగా 140 సంవత్సరాలపాటు వేంగి(పెదవేగి)ని రాజధానిగా పరిపా

SAKSHI

లించారు.

ఈ వంశ స్థాపకుడు విజయదేవవర్మ. ఈయన సుమారుగా క్రీ.శ. 300 నుంచి 335 వరకు పరిపాలించినట్లు తెలుస్తుంది. పల్లవులను ఎదిరించి, బృహత్పలాయనుల ఆధీనంలోని 'వేంగి'ని ఆక్రమించి స్వతంత్ర రాజ్యస్థాపన చేశాడు. ఏలూరు ప్రాకృత శాసనం, కంతేరు రెండో శాసనం ఈయన కాలానివే. విజయేంద్రవర్మ సమకాలికుడైన వాకాటక రాజు – ప్రవరసేనుడు.

విజయదేవవర్మ తర్వాత ఈ వంశంలో హస్తివర్మ ప్రస్తావన ఉంటుంది. క్రీ.శ. 335–350 మధ్య 15 సంవత్సరాల కాలం పరిపాలించాడు. ఇతని పాలన కాలంలోనే గుప్తవంశ చక్రవర్తి సముద్రగుప్తుడు వేంగిపై దండెత్తి హస్తివర్మను ఓడించాడు. సముద్ర గుప్తుడి అలహాబాదు స్తంభశాసనంలో హస్తివర్మ ప్రస్తావన కనిపిస్తుంది. పెదవేగి శాసనం, పెనుగొం డ శాసనం ఇతనికాలం నాటివే. శాలం కాయనుల లో గొప్పవాడు హస్తివర్మ 'సమర అవస్త విజయివా'గా ప్రతీతి.

హస్తివర్మ తర్వాత ఈ వంశంలో నందివర్మ (నందివర్మ–1) ప్రస్తావన కనిపిస్తుంది. ఈయన హస్తివర్మ తనయుడే. క్రీ.శ. 350–380 మధ్య పరిపాలించాడు. కానుకొల్లు ప్రాకృత శాసనం ఇతని కాలానిదే. వివిధ ధర్మ ప్రధానుడిగా కీర్తిని పొందాడు.

నందివర్మ అనంతరం దేవవర్మ, అచండవర్మ, విజయనందివర్మ (నందివర్మ–2), విజయ స్కంధవర్మ వంటివారి ప్రస్తావన కనిపిస్తుంది. కంతేరు శాసనం ఆధారంగా విజయస్కంధవర్మ శాలంకాయనులలో చివరి రాజుగా చెబుతారు. (410–440) గుంటుపల్లి శాసనం నందివర్మ–2 కాలంనాటిది.

శాలంకాయనులు శాతవాహనుల పరిపాలనా పద్ధతిని అవలంబించారు. వీరు వైదిక మతాభిమానులు. అధికులు శైవులు. మతసహనాన్ని పాటించారు. విజయదేవవర్మ, నందివర్మ–3 అశ్వమేధయాగాలు చేసినట్లు తెలుస్తుంది. ఈ వంశస్థుల ఆరాధ్యదైవం–చిత్రరథ స్వామి(సూర్యుడు). అరసవిల్లిలోని సూర్య దేవాలయం ప్రాచుర్యం పొందింది. వీరికాలంలో బర్మాకు బౌద్ధ ప్రచారకులను పంపారు.

వీరి రాజభాష ప్రాకృతం. పరిపాలన చివరి అంకంలో సంస్కృతం రాజభాషగా అవతరించింది. వీరికాలం నాటి మొత్తం 10 శాసనాలలో 3 ప్రాకృతంలోను, మిగిలినవి సంస్కృతంలోను కనిపిస్తాయి. ఎక్కువ శాసనాలు వేయించింది 'విజయదేవవర్మ'.

భూమిశిస్తు వసూలు బాధ్యత 'మన్యద' అనే అధికారిది. ఈ వంశంవారి కాలంలో ఆంధ్ర దేశానికి రోమ్, ఈజిప్టు, గ్రీకు వంటి దేశాలతో వర్తక సంబంధాలుండేవి. ప్రముఖ ఓడరేవు–'ప్రాతార'. శుద్ధతర్క విద్యకు పునాది వేసిన దిజ్ఞాగుడు వీరికాలం వాడే. ఇతడు తన చివరి రోజులను వేంగి విహారంలో గడిపాడు. బౌద్ధమత ప్రముఖుడు భావవివేకుడు ఈ కాలానికి చెందినవాడేనని చెప్పవచ్చు. ఆచార్య నాగార్జునుని ప్రజ్ఞాపారమిత శాస్త్రంపై వ్యాఖ్యానం రాసింది ఇతడే. శాలంకాయనులు విష్ణుకుండినుల చేతిలో పతనమైనట్లు తెలుస్తుంది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. బృహత్పలాయనులు చరిత్రను ఆధారభూతమైన శాసనం?
   ఎ) పెనుగొండ శాసనం బి) పెదవేగి శాసనం
   సి) కొండముది శాసనం డి) కంతేరు శాసనం
2. కిందివారిలో సూర్యభక్తులు ఎవరు?
   ఎ) శాతవాహనులు బి)ఆనంద గోత్రజులు
   సి) శాలంకాయనులు డి)బృహత్పలాయనులు
3. 'చేజెర్ల శాసనం' ఈ వంశ చరిత్రను తెలుపుతుంది?
   ఎ) ఆనంద గోత్రజ బి) బృహత్పలాయన
   సి) శాలంకాయన డి) ఇక్ష్వాకులు
4. సముద్రగుప్తుని చేతిలో ఓటమిపాలైన శాలంకాయన రాజు?
   ఎ) అత్తివర్మ బి) హస్తివర్మ
   సి) నందివర్మ డి) విజయ స్కంధవర్మ
5. బప్ప భట్టారక పాదభక్తులుగా తమను తాము చెప్పుకున్నవారు?
   ఎ) శాలంకాయనులు బి) పల్లవులు
   సి) ఆనంద గోత్రజులు డి) శాతవాహనులు
6. బృహల్పాయన వంశ స్థాపకుడు?
   ఎ) కందారుడు బి) జయవర్మ
   సి) విజయదేవవర్మ డి) హస్తివర్మ
7. 'గోరంట్ల శాసనం'ను వేయించింది?
   ఎ) కందారుడు బి) దామోదర వర్మ
   సి) అత్తివర్మ డి) నందివర్మ
8. త్రికూటపర్వతంగా ఇది ప్రతీతి?
   ఎ) వేంగి బి) కోటప్పకొండ
   సి) ధాన్యకటకం డి) ఘంటసాల

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|---|---|---|---|
| | C | C | A | B | A | B | C | B |

SAKSHI

**ఒకటో శతాబ్దం నుంచి 15వ శతాబ్దం మధ్య ఆంధ్రదేశంలో కనిపించే బృహత్పలాయనులు, శాలంకాయనులు, ఆనంద గోత్రజులు, తూర్పు చాళుక్యులు, కాకతీయులు, విజయనగర రాజులు, రెడ్డి రాజులతో సహా... కుతుబ్ షాహీల పాలననాటి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులపై అవగాహన అవసరం. అందువల్ల విద్యార్థులు అంశాల వారీగా చరిత్రను తెలుసుకోవాల్సిన ప్రాముఖ్యత ఎంతో ఉంది...**

## విష్ణుకుండినులు

ఈ వంశస్థులు ఇక్ష్వాకులకు సామంతులుగా లేదా మాండలికులుగా మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలోని అమరాబాదు ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తుంది. వంశ స్థాపకుడు మహారాజేంద్రవర్మ, చివరివాడు మంచన భట్టారకుడు. ఈ వంశంలో గొప్పవాడు రెండో మాధవవర్మ, వీరి పాలన క్రీ.శ. 358 ప్రాంతంలో ప్రారంభమై క్రీ.శ. 624 వరకు కొనసాగింది. వీరి స్వతంత్ర రాజ్యానికి తొలి రాజధాని ఇంద్రపురం లేదా ఇంద్రపాలగుట్ట. వీరి రెండో రాజధాని త్రివర నగరం లేదా తిరువూరు. రాజధానిని ఇంద్రపురం నుంచి త్రివర నగరానికి మార్చిన వ్యక్తి నాలుగో మాధవ వర్మ. వీరి కాలంనాటి చిక్కుళ్ల శాసనాన్ని అధ్యయనం చేసిన ప్రముఖులు విష్ణుకుండినుల రాజధాని 'వినుకొండ' కావచ్చని అభిప్రాయపడ్డారు.

విష్ణుకుండిన వంశ రాజులు వరుసగా.. మహారాజేంద్రవర్మ, మొదటి మాధవవర్మ, మొదటి గోవింద వర్మ, రెండో మాధవవర్మ, దేవవర్మ, మూడో మాధవవర్మ, విక్రమేంద్రవర్మ (మహాకవి బిరుదాంకితుడు), ఇంద్రభట్టారకవర్మ, విక్రమేంద్ర భట్టారకవర్మ, రెండో గోవిందవర్మ, నాలుగో మాధవవర్మ, మంచన భట్టారక. ఈ వంశస్థులది భూస్వామీకరించిన రాజకీయ వ్యవస్థ. ఈ వంశ రాజులు దక్షిణాపథపతి, త్రికూట మలయాధిప, శ్రీపర్వతస్వామి పాదానుదాసులుగా పేర్కొన్నారు.

ఈ వంశంలో క్రీ.శ. 398-485 మధ్య పాలించిన మొదటి గోవింద వర్మ, మొదట బౌద్ధ మతాభిమాని. ఈయన భార్య పరమమహాదేవి. బౌద్ధమత ఆరాధకురాలైన ఈమె పలు విహారాలను నిర్మించింది. ఇంద్రపాలనగర తామ్రశాసనం గోవింద వర్మ కాలం నాటిది.

ఈ వంశంలో గొప్పవాడైన రెండో మాధవవర్మ (435-470) పదకొండు అశ్వమేధ యాగాలను, రాజసూయ యాగాలను జరిపించిన వ్యక్తి. వైదిక మతాభిమాని. వాకాటక వంశ రాకుమారిని వివాహం చేసుకున్నాడు. ఈయన కాలంలో రాజ్య విస్తరణ వల్ల రాజధాని ఇంద్రపురం నుంచి అమరావతికి మారినట్లు తెలుస్తోంది. ఈయనకు 'త్రిసముద్రాధిపతి' అన్న బిరుదు ఉన్నట్లు తెలుస్తుంది.

క్రీ.శ. 528-556 మధ్య పాలించిన ఇంద్రభట్టారకవర్మ ఆంధ్రదేశంలో 'ఘటిక' వ్యవస్థను ప్రారంభించాడు. ఘటిక అనేవి విద్యాలయాలు. ఇతనికి 'సత్యాశ్రయ' అనే బిరుదు ఉంది.

క్రీ.శ. 556-570 మధ్య పరిపాలించిన విక్రమేంద్ర భట్టారక వర్మకి రెండో విక్రమేంద్రవర్మ అని కూడా పేరు. 'ఉత్తమాశ్రయ' బిరుదాంకితుడు. ప్రఖ్యాత చిక్కుళ్ల శాసనం ఈయన కాలం నాటిదే.

క్రీ.శ. 576-623 మధ్య పాలించిన నాలుగో మాధవవర్మ 'జనాశ్రయ' బిరుదాంకితుడు. గణస్వామి అసంపూర్తిగా వదిలేసిన 'జనాశ్రయ ఛందో విచ్ఛిత్తి' అనే సంస్కృత అలంకార గ్రంథాన్ని పూర్తిచేసిన ఘనత నాలుగో మాధవవర్మకు దక్కు తుంది. తూర్పు చాళుక్య రాజైన కుబ్జవిష్ణువర్ధనుడి చేతిలో ఇతడు హతుడైనట్లు తెలుస్తుంది. ఈపూరు, పొలమూరు శాసనాలు ఇతని కాలంనాటివే అన్న వాదన బలంగా ఉంది.

విష్ణుకుండినులు వైదిక మతాభిమానులు. శ్రీపర్వత స్వామి (శ్రీశైల మల్లిఖార్జున) భక్తులు. బౌద్ధ మతాన్ని ఆదరించాడు. వజ్రయాన బౌద్ధ శాఖ ప్రాచుర్యం పొందింది. వీరి కాలంనాటి ప్రముఖ బౌద్ధ పండితుల్లో 'దశబలబలి' ప్రముఖుడు. విష్ణుకుండినుల నాణేలపై ఓడ, సింహం ముద్రలు ఎక్కువగా కనిపిస్తాయి. వీరి రాజలాంఛనం సింహమని చెప్పవచ్చు. వీరి మొదటి రాజభాష ప్రాకృతం. మొదటి గోవిందవర్మ కాలం నుంచి సంస్కృతం రాజభాష అయింది. నాచికేతోపాఖ్యానం రాసిన దగ్గుపల్లి దుగ్గన ఈ కాలం వాడే.

విజయవాడకు దగ్గరలోని అక్కన్న-మాదన్న గుహలు, కీసరగుట్టలోని కేసరి రామలింగేశ్వర ఆలయం, మొగల్రాజపురంలోని గుహాలయాలు, ఉండవల్లిలోని అనంతపద్మనాభ ఆలయం, భైరవకొండ గుహాలయాలు, విష్ణుకుండినుల కాలం నాటివే. భైరవకొండలోని గుహాలయాలలో కుంభ శీర్షాలతో ఉన్న సింహపాద స్తంభాలు విష్ణుకుండినుల శిల్పకళా నైపుణ్యానికి నిదర్శనాలు. కీసరగుట్ట వద్ద జరిపిన తవ్వకాల్లో లభించిన ఆధారాలను బట్టి వీరికాలంలో నరమేధ క్రతువులు జరిగేవని తెలుస్తుంది. వైదికమత పునరుద్ధరణ, దేవాలయాల నిర్మాణంలో వీరు పల్లవులకు మార్గదర్శకులయ్యారు. ఈ వంశం చివరకు పల్లవుల చేతిలో పతనమైనట్లు చరిత్ర చెబుతుంది.

## ప్రాక్టీస్ బిట్స్...

**1.నరమేధ క్రతువులు ఏ వంశ రాజుల పాలన కాలంలో కనిపిస్తాయి?**

ఎ) బృహత్పలాయనులు  బి) తూర్పు చాళుక్యులు
సి) విష్ణుకుండినులు  డి) శాలంకాయనులు

**2.'నరేంద్ర మృగరాజు' అన్న బిరుదు ఎవరికి ఉంది?**

SAKSHI

ఎ) గుణగ విజయాదిత్య బి) రెండో విజయాదిత్య

సి) మొదటి చాళుక్య భీమ డి) నాలుగో విజయాదిత్య

**3.ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని ఎవరి కాలంలో నిర్మించారు?**

ఎ) కుబ్జవిష్ణువర్ధన బి) గుణగ విజయాదిత్య

సి) చాళుక్య భీమ-1 డి) రాజరాజనరేంద్ర

**4.అసంపూర్ణ జనాశ్రయ ఛందోవిచ్ఛిత్తి అన్న సంస్కృత అలంకార శాస్త్ర గ్రంథాన్ని పూర్తి చేసింది?**

ఎ) నాలుగో మాధవవర్మ బి) రెండో మాధవవర్మ

సి) రెండో విక్రమేంద్రవర్మ డి) మొదటి గోవిందవర్మ

**5.శ్రీపర్వత స్వామి పాదదాసులుగా పేర్కొన్నవారు?**

ఎ) శాలంకాయనులు బి) ఆనందగోత్రజులు

సి) విష్ణుకుండినులు డి) తూర్పు చాళుక్యులు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|
| | C | B | C | A | C |

SAKSHI

# రెడ్డి రాజుల చరిత్ర, ఆధారాలు

## ఆధారాలు

ఆంధ్రదేశాన్ని పాలించిన వివిధ రాజకుటుంబాల్లో కొండవీటి రెడ్లు ముఖ్యులు. కొండవీటి రెడ్డి స్థాపకుడు ప్రోలయ వేమారెడ్డి(క్రీ.శ. 1325–1353). మధ్యయుగానికి చెందిన ముసునూరి, రేచర్ల, రెడ్డి రాజుల చరిత్రకు ప్రధానంగా తామ్ర, శిలా శాసనాలు, సంస్కృతం, తెలుగు సాహిత్యం, మహ్మదీయ చరిత్రకారుల కథనాలు, మెకంజీ కైఫీయత్‌లు, చాటుకృతులు, బిరుదావళులు ఆధారాలుగా ఉన్నాయి.

### సంస్కృత గ్రంథాలు:

కాళిదాసు మూడు సంస్కృత నాటకాలు... అభిజ్ఞాన శాకుంతలం, విక్రమోర్వశీయం, మాలవికాగ్ని మిత్రంలు. ఈ నాటకాలకు కుమార గిరి రాజీయం అనే పేరుతో కాటయ వేమారెడ్డి సంస్కృతంలో వ్యాఖ్యానం రాశాడు. అమరు శతకానికి శృంగార దీపిక పేరుతో పెద కోమటి రెడ్డి వ్యాఖ్యానం చేశాడు. వామనభట్ట బాణుడు రాసిన వేమ భూపాల చరితం, రేచర్ల వంశస్తుడైన రెండో సింగభూపాలుడి రసార్ణవ సుధాకరం, విశ్వేశ్వరుడి చమత్కార చంద్రిక, అమృతానంద యోగి రాసిన అలంకార సంగ్రహం.. లాంటి సంస్కృత గ్రంథాల ద్వారా రెడ్డిరాజుల చరిత్ర తెలుస్తోంది.

### తెలుగు గ్రంథాలు:

పెద కోమటి వేమారెడ్డి ఆస్థానంలోని శ్రీనాథుడు రాసిన భీమేశ్వర పురాణం, కాశీఖండం, క్రీడాభి రామం; కొమ్మన రాసిన శివలీలా విలాసం, కొరవి గోపరాజు రాసిన సింహాసన ద్వాత్రింశిక.. లాంటి తెలుగు గ్రంథాలు ఈ చరిత్రకు ఆధారాలుగా నిలుస్తున్నాయి. రేచర్ల వంశం గురించి వివరించే వెలుగోటి వారి వంశావళి, చాటుకృతులు (పొగడ్తలు), మెకంజీ సేకరించిన కైఫీయత్తులు (స్థానిక రికార్డులు), స్థానిక బిరుదావళుల ఆధారంగా రెడ్డి రాజుల చరిత్ర తెలుసుకోవచ్చు. ఉదాహరణకు అడుగుల వెంకన్న తెలుగులో రామరాజీయం బిరుదావళి, విన్నకోట పెద్దన– బిరుద ప్రబంధం, కావ్యాలంకార చూడామణి ముఖ్యమైనవి. కొండవీటి సీమ గురించి తెలుసుకోవడానికి గుడికట్టు లేఖలు, దండక వెలలు లాంటి ఖాతా పుస్తకాల (గ్రామ సీమల జమా ఖర్చుల రికార్డులు) ద్వారా తెలుసుకోవచ్చు.

### ముస్లిం చరిత్ర కథనాలు:

అల్లా ఉద్దీన్ ఖిల్జీ కాలం నాటి 'తారీఖ్–ఇ– అలాయి'ను అమీర్‌ఖుస్రూ రాశాడు. తారీఖ్–ఈ–ఫిరోజ్ షాహిని జియాఉద్దీన్ బరానీ రచించాడు. ఈ రచనల వల్ల రెడ్డి రాజుల కాలం నాటి సాంఘిక, రాజకీయ, మత పరిస్థితులు తెలుసుకోవచ్చు.

## రెడ్డి రాజులు–వంశ చరిత్ర

మహ్మదీయుల నుంచి ఆంధ్రదేశం విముక్తి పొందిన తర్వాత వెలసిన స్వతంత్ర రాజ్యాల్లో కొండవీటి రెడ్లు సమర్థులు. కొండవీడు, రాజ మహేంద్ర వరాలను రాజధానులుగా చేసుకొని మధ్యాంధ్ర దేశాన్ని సుమారు వందేళ్లకు పైగా పాలించారు. వీరికి పంటరెడ్లని పేరు. వెల్లచేరి గోత్రం, దేసటి కులం. ఈ వంశంలో మొదటివాడు కామారెడ్డి. ఇతడి కుమారుడు కొమటి ప్రోలయరెడ్డి కాకతీయ ప్రతాపరుద్రుడికి సమకాలీకుడు.

### ప్రోలయ వేమారెడ్డి(క్రీ.శ. 1325–1353):

ఇతడు కోమటి ప్రోలయరెడ్డి రెండో కుమారుడు. అద్దంకి ఇతడి రాజధాని. ఆంధ్ర స్వాతంత్రోద్యమంలో ముసునూరి ప్రోలయ నాయకుడికి సహకరించారు. మహ్మదీయులను సమర్థంగా ఎదుర్కొన్నాడు. మల్లవరం శాసనం ఇతడిని మ్లేచ్ఛాబ్ధి కుంభోద్భవ అని వర్ణించింది. ప్రోలయ వేమారెడ్డి త్రిపురాంతకం, శ్రీశైలం, అహోబిలం, ప్రాంతాలను రెడ్డిరాజ్యంలో విలీనం చేశాడు. ధరణికోట (అమరావతి), ధనప్రోలు(చందవరం), వినుకొండ, కొండవీడు, బెల్లంకొండ, కొండపల్లిల్లో దుర్గాలు నిర్మించాడు. అంబదేవకాయస్థ వంశానికి చెందిన ఘోడెరాయగంగ ఇతడి గురువు. రాజ్యస్థాపనలో ఇతడే ప్రధానపాత్ర వహించాడు. ప్రోలయ వేమారెడ్డి బ్రాహ్మణులకు అగ్రహారాలిచ్చి ధర్మ ప్రతిష్ఠాపగురు, నిస్సీయ భూదాన పరశురామ, అపరిమిత భూదాన పరశురామ అనే బిరుదులు పొందాడు. శ్రీశైలం, అహోబిలం దేవాలయాలకు, శ్రీశైలంలోని పాతాళగంగకు మెట్లు నిర్మించాడు. శైవ, వైష్ణవ మతాలను ఆదరించి, గుళ్లు, గోపురాలు, చెరువులు నిర్మించాడు. కవిత్రయంలో చివరివాడైన ఎర్రాప్రగడ హరివంశాన్ని తెలుగులోకి అనువదించి వేమారెడ్డికి అంకితమిచ్చాడు. ఎర్రాప్రగడకు శంభుదాసుడనే బిరుదుంది. ప్రోలయ వేమారెడ్డి అనేక క్రతువులు, యజ్ఞయాగాలు చేసి అనవరత పురోహిత కృత సోమపాన, ధర్మ ప్రతిష్ఠాగురు బిరుదులు పొందాడు.

### అనవోతారెడ్డి(క్రీ.శ.1354–1364):

వేమారెడ్డి అనంతరం అతడి పెద్ద కుమారుడు అనవోతారెడ్డి రాజ్యానికి వచ్చాడు. యువరాజుగా ఉంటూనే అనేక యుద్ధాల్లో పాల్గొన్నారు. కళింగాంగులు, పద్మనాయకులు, బహమనీలతో యుద్ధాలు చేశాడు. అనేక దుర్గాలను పట్టుకోవడంతో ఇతడికి వీరన్నవోతభూపతి, ద్వీప విజేత అనే బిరుదులున్నట్టు ద్రాక్షారామ శాసనం ద్వారా తెలుస్తోంది. బహమనీ సుల్తానులు అమరావతి అమరేశ్వరాలయాన్ని ధ్వంసం చేస్తే, దాన్ని అనవోతారెడ్డి పునఃనిర్మించినట్టు ఆ ఆలయంలోని శాసనం తెలుపుతుంది. అనవోతా రెడ్డి రాజధానిని అద్దంకి నుంచి తాను నిర్మించిన కొండవీటి దుర్గానికి మార్చినట్టు క్రీ.శ. 1364 మన్యమాపురం శాసనం పేర్కొంటోంది. ఇతడు గొప్ప పరాక్రమ

SAKSHI

వంతుడు. వర్తక వాణిజ్య అభివృద్ధికి మోటుపల్లి రేవును అభివృద్ధి చేశాడు. సముద్రయానం చేసే వర్తకులకు అభయ శాసనం ప్రకటించాడు.

ఆనాడు సముద్రం ద్వారా వర్తకం చేసిన అవచి తిప్పయశెట్టి గొప్ప పేరు పొందాడు. అనవోతారెడ్డి ఆస్థానంలో బాల సరస్వతి అనే కవీశ్వరుడు విద్యాధికారిగా ఉండేవాడు. అనవోతారెడ్డి శాసన కావ్యాల న్నింటినీ బాలసరస్వతే రచించాడు.

### అనవేమారెడ్డి(క్రీ.శ. 1364-86):

అనవోతారెడ్డి కుమారుడు కొమరగిరిరెడ్డి చిన్నవాడు కావడంతో అతడి తమ్ముడు అనవేమారెడ్డి రాజ్యానికి వచ్చాడు.

**విజయాలు:** అప్పటికే చిన్నాభిన్నంగా ఉన్న రాజ్యాన్ని తన విజయాల ద్వారా రెడ్డి రాజ్య ఔన్నత్యాన్ని ప్రతిష్ఠించాడు. కృష్ణానది ముఖద్వారమైన దివిసీమను జయించాడు. శూరవరపట్టణం ఉండి రాజులను, కామవరం భక్తి రాజును, నిరవద్యపురం(నిడదవోలు) చాళుక్యలను జయించి రాజమహేంద్రవరం, దక్షిణ కళింగ, శ్రీశైలం ప్రాంతాలను రెడ్డి రాజ్యంలో విలీనం చేశాడు. హైహయల నుంచి జలదుర్గమైన కోనసీమను అనవేమారెడ్డి, ఆనాటి పానారసీమను(రాజోలు తాలుకా) వశపర్చుకున్నాడు. పిఠాపురం, కొఠాం, కొప్పుల వంశం వారిని, మత్స్య వంశ పాలనలో ఉన్న సింహాచలం, శారదా నదీ తీరంలో ఉన్న ఒడ్డాది, మాడేముల(మాడుగుల) ప్రాంతాలను అనవేమారెడ్డి స్వాధీనం చేసుకున్నాడు. ఇతడి రాజ్యం శ్రీశైలం నుంచి తూర్పు సముద్రం, సింహాచలం నుంచి నెల్లూరు వరకు వ్యాపించింది.

రాజ్య విజయాలతో అనవేమారెడ్డి రెడ్డిరాజ్య ప్రతిష్ఠను పునరుద్ధరించాడు. ఇతడి పరాక్రమానికి నిదర్శనంగా ఛురికా సహాయ, ప్రజా పరిచిత, చతుర్విధోపాయ బిరుదులున్నాయి. మరుగునపడ్డ వసంతోత్సవాలను జరిపించాడు. ఆధ్యాత్మిక చింతనాపరుడు, శైవమతాభిమాని. ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో మండపాలు, శ్రీశైలంలో వీరశైవ భక్తుల కోసం వీరశిరో మంటపం, సింహాచలంలో అనవేమనగిరి మంటపం నిర్మించాడు. ఇతడి మంత్రుల్లో మావిండి పెద్దన్న, ఇమ్మడీంద్రుడు ముఖ్యులు. ఇమ్మడీంద్రుడికి రాజమండ్రి తాలుకాలోని ఇమ్మడి లంక గ్రామాన్ని దానమిచ్చాడు. అనవేమారెడ్డి దండనాయకుడు, సేనాపతి అల్లాడరెడ్డి గొప్ప పేరు సంపాదించారు.

### కొమరగిరి రెడ్డి(క్రీ.శ. 1386-1402):

అనవేమారెడ్డి మరణాంతరం కొమరగరి రెడ్డి అధికారంలోకి వచ్చాడు. ఇతడు రాజ్యానికి వచ్చే ముందు పెదకోమటి వేమారెడ్డి, కొమరగిరి రెడ్డిల మధ్య వారసత్వ యుద్ధం జరిగింది. చివరకు కొమరగిరిరెడ్డి అనంతరం పెదకోమటి వేమారెడ్డి రాజయ్యేలా రాజీ కుదిరిందని మల్లంపల్లి సోమశేఖర శర్మ అభిప్రాయపడ్డాడు. కొమరగిరిరెడ్డి కళాపిపాసి, భోగలాలసుడు, సాహిత్యాభిలాషి కావడం వల్ల రాజ్యభారమంతా అతడి బావమరిది కాటయవేమారెడ్డికి అప్పగించాడు. వారసత్వ యుద్ధాన్ని ఆసరగా తీసుకొని విజయనగర రాజులు శ్రీశైలం, త్రిపురాంతకాలను ఆక్రమించి కాటయ వేమారెడ్డిపై దండెత్తారు. ఈ యుద్ధంలో కాటయ వేముడు విజయనగర పాలకుడు రెండో హరిహరరాయులపై విజయం సాధించాడు. ఫలితంగా త్రిపురాంతకం, శ్రీశైలంలోని కొంత భాగం రెడ్డి రాజ్యానికి లభించింది. హరిహర రాయులు తన కుమార్తెను కాటయ వేముడి పెద్దకుమారుడు కాటయకు ఇచ్చి వివాహం చేశాడు.

కాటయవేమారెడ్డి కళింగపై విజయం సాధించాడని శ్రీనాథుడి కాశీఖండం, భీమేశ్వర పురాణం; శివలెంకకొమ్మనుడి శివలీలా విలాసం ద్వారా తెలుస్తోంది. కాటయ వేమారెడ్డి రాసిన కుమారగిరి రాజీయం వ్యాఖ్యానం ఆధారంగా రంప, మొల్లేరు, కిమ్మూరు, చెండపూడి దుర్గాలు (తూ.గో. జిల్లా), వజ్రకూటం(విశాఖ జిల్లా), రామగిరి, వడ్డాది, మాడుగుల, కటకం(ఒరిస్సా) ప్రాంతాలను జయించినట్లు పేర్కొన్నాడు.

SAKSHI

# రెడ్డి రాజుల పరిపాలన సామాజిక పరిస్థితులు

## రెడ్డి రాజుల పరిపాలన సామాజిక పరిస్థితులు

### మతం:

రెడ్డి రాజులు–ముస్లింలకు వ్యతిరేకంగా పోరాడారు. హిందూ ధర్మ సంరక్షణ ధ్యేయంగా శైవ–వైష్ణవ మతాలను ఆదరించారు. ఎక్కువ మంది రెడ్డి రాజులు వీరశైవాన్ని ఆదరించారు. శివుని భయంకర రూపాలైన భైరవ, మైలార, వీరముష్టి, జంగమమతాలు ప్రతిష్ఠించి పూజించేవారు. తాంత్రిక విధానంలో దేవతలకు పంచమకారాలతో నైవేద్యం సమర్పించేవారు. 'మద్యం, మీన, మాంస, ముద్ర, మైధునం' వీటిని పంచమకారాలు అంటారు. మైలారభటులు, వీరముష్టివారు, వీరజం గమలు పాశుపత ఆరాధనతో అనేక సాహస కృత్యాలు చేసేవారు. రాజు కోసం, రాజ్యం కోసం వీరు తలలు నరుక్కునేవారు. పొట్టలో కత్తులు జొప్పించుకునేవారు. దైవ ప్రీతికోసం స్త్రీ పురుషులు ఆత్మహత్యలు చేసుకునే గుడులు ఉండేవని సింహాసన ద్వాత్రింశికలో కొరవి గోపరాజులు రాశాడు. వీటినే చంపుడు గుడులు అనేవారు. అనవేమారెడ్డి శ్రీశైలంలో వీరశిరోమండపం నిర్మించాడు. రేచర్ల వెలమరాజుల కాలంలో రణముకుడుపు అనే భైరవ తాంత్రిక విధానం ఉండేది. శత్రువుల రక్తంతో శరీరమంతా పూసుకుని తాంత్రిక విధానంతో రేచర్ల వెలమలు దేవతలను పూజించేవారు. శ్రీశైలం, త్రిపురాంతకం, ద్రాక్షారామం, పాలకొల్లు, సామర్లకోట, భీమవరం, గుణుపూడి, అమరావతి ఆనాటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు. ప్రోలయవేమారెడ్డి అమరావతి ఆలయ శిఖరంపై బంగారు కలశాన్ని ఏర్పాటు చేశాడు. హరవిలాసం, శివలీల విలాసం, కాశీఖండం, భీమ ఖండం గ్రంథాలు శైవమత ప్రాబల్యం గురించి వివరిస్తున్నాయి. రెడ్డిరాజుల కాలంలో వైష్ణవ మతం కూడా ప్రాముఖ్యం సంతరించుకుంది. మాచర్ల, బాపట్ల, సింహాచలం, శ్రీకూర్మం, సర్పవరం, అహోబిలం ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రాలు. కాటయవేమారెడ్డి 1405లో సర్పవరం భావనారాయణ స్వామి (కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా) దేవాలయంలో వసంత రాయ మండపం నిర్మించాడు. రెడ్డి రాజుల్లో కుమారగిరి రెడ్డి, కాటయ వేమారెడ్డి వైష్ణవాన్ని ఆదరించి పోషించారు. దక్షిణ దేశం నుంచి వచ్చిన భట్టార, కందాడు, తిరుమల వైష్ణవ కుటుంబాలు వైష్ణవ మత ప్రచారం చేశాయి. రేచర్ల పద్మనాయకులు వైష్ణవ మతాన్ని ఆదరించారు. కాలక్రమేణ వైష్ణవ మతంలో వడగలై(ఉత్తరాది), తెంగలై (దక్షిణాధి) రెండు శాఖలు ఏర్పడ్డాయి. తెంగలై శాఖ తమిళ ప్రబంధ సాహిత్యాన్ని ప్రచారం చేస్తే ఆంధ్రదేశంలో వడగలై శాఖ వైష్ణవం ఆదరణ పొందింది.

### ఆర్థిక పరిస్థితులు:

బద్దెన, మల్లన రచనల ద్వారా రెడ్డి రాజుల ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవచ్చు. రెడ్డిరాజుల కాలంలో వ్యవసాయమే ముఖ్య వృత్తి. రాజ్యానికి భూమిశిస్తు ముఖ్య ఆదాయం. పండిన పంటలో ఆరో వంతు భూమిశిస్తుగా వసూలు చేసేవారు. వరి, జొన్న, సజ్జ, పత్తి, నువ్వులు, చెరకు ప్రధాన పంటలు. భూమిని సర్వే చేయించి, వర్గీకరించి, పంటదిగుబడిననుసరించి పన్నులు నిర్ధారించేవారు. పంట పొలాలు మూడు రకాలు అవి.. వెలి పొలం, నీరునేల, తోటభూమి. భూమి కొలతకు 'గడ'లను వాడేవారు. 'వృత్తి కట్నాలు' పేరుతో ప్రభుత్వానికి పన్నులు చెల్లించేవారు. పన్నులు చెల్లించని వారికి కఠిన శిక్షలుండేవి. ఎగుమతులు, దిగుమతులపై సుంకాలు విధించేవారు. రెడ్డిరాజులు పెద్ద చెరువులు నిర్మించారు. పెదకోమటి వేమారెడ్డి భార్య సూరాంబ గుంటూరు జిల్లా అమీనాబాదు వద్ద సంతార సాగరం చెరువు తవ్వించినట్లు ఫిరంగిపురం శాసనం వల్ల తెలుస్తోంది. రెడ్డి రాజు ల్లో కడపటి వాడు రాచవేమారెడ్డి ఈ చెరువుకు జగ నొబ్బ కాలువ తవ్వించాడు. వినుకొండ సీమలు నేత పరిశ్రమకు ప్రసిద్ధి. పత్తి పంట అధికంగా ఉండేది. అందువల్ల శ్రీనాథుడు పల్నాడులో రంభయైన 'ఏకులు వడుకున్' అని వర్ణించాడు. వైశ్య, బలిజలు వర్తక వాణిజ్యాన్ని నిర్వహించేవారు. త్రిపురాంతకం, మాచర్ల, వినుకొండ, కొండవీడు, ద్రాక్షారామం, నెల్లూరు, పెనుగొండ, రాజమహేంద్రవరం ఆనాటి వర్తక కేంద్రాలు. అవచి తిప్పయ్య శెట్టి దేశ, విదేశాలతో నౌకా వ్యాపారం సాగించేవాడు. చందనం, కర్పూరం, చీనీ–చీనాంబరాలు దిగుమతి చేసుకునేవారు. గాడిదలు, గుర్రాలు, ఒంటెలు, దున్నపోతులను సరకు రవాణాకు వర్తకులు వినియోగించేవారు. నదులను దాటడానికి పుట్టీలను(పడవలు) ఉపయోగించేవారు. అనవోతారెడ్డి మోటుపల్లి ఓడరేవును ఆధునికీకరించి, వర్తకులకు అభయశాసనం వేయించాడు. క్రీ.శ.1410లో కాటయ వేమారెడ్డి భార్య మల్లాంభిక రాజమహేంద్రవరంలో 'మార్కండేయ శివాలయం' నిర్మించింది.

### భాషా, సారస్వతాలు:

రెడ్డి రాజులు సంస్కృతం, తెలుగుభాషలను ఆదరించడమే గాక స్వయంగా కవులు, పండితులుగా గుర్తింపు పొందారు. ఆనాటి రాజ భాష సంస్కృతం. శ్రీనాథుడు పెదకోమటిరెడ్డి ఆస్థానంలో 'విద్యాధికారి'గా నియమితుడయ్యాడు. 'గౌడడిండిమభట్టుని శ్రీనాథుడు ఓడించాడు. శ్రీనాథునికి 'కవితా విద్యాధార' 'సరస సాహిత్య చక్రవర్తి' 'ప్రబందాధిప', 'కవి సార్వభౌమ' అనే బిరుదులున్నాయి. మరుత్తారాట్ చరిత్ర, శాలివాహన సప్తశతి, శృంగార నైషధం, భీమేశ్వర పురాణం, కాశీఖండం, హరివంశం, పండితారాధ్య చరిత్ర, శివరాత్రి మహత్యం, పలనాటి వీర చరిత్ర, ధనుంజయ విజయం మొదలైన గ్రంథాలను శ్రీనాథుడు రచించాడు. కుమారగిరిరెడ్డి నాట్యశాస్త్రం మీద 'వసంత రాజీయ'మనే గ్రంథాన్ని సంస్కృత భాషలో రచించాడు. ఇతని బావమరది కాటయవేమారెడ్డి 'కుమారగిరిరాజీయం' అనే పేరుతో కాళిదాసు నాటకాలకు సంస్కృతంలో వ్యాఖ్యానం చేశాడు. పెదకోమటి వేమారెడ్డి 'సాహిత్య చింతామణి', 'సంగీత చింతామణి'

SAKSHI

గ్రంథాలు రచించాడు. పెదకోమటి వేమారెడ్డి ఆస్థాన కవి వామనభట్ట భాణుడు వేమభూపాలీయం అనే చారిత్రక గ్రంథం, శృంగారభూషణ బాణం అనే నాటక గ్రంథం, నలాభ్యుదయం, రఘునాధాభ్యుదయం (కావ్యాలు), శబ్దరత్నాకరం, శబ్దచంద్రిక అనే నిఘంటువులు రచించాడు. రెడ్డిరాజుల యుగంలో తెలుగులో గొప్ప గ్రంథాలొచ్చాయి. అద్ధంకి రెడ్డిరాజుల ఆస్థాన కవి ఎర్రాప్రగడ తెలుగు భాషలో లక్ష్మీ నృసింహ పురాణం, హరివంశం గ్రంథాలు రచించి బంధపరమేశ్వరుడు, శంబుదాసుడు, అనే బిరుదులు పొందాడు. మహాభారతంలోని అరణ్యపర్వ శేషాన్ని తెలుగుభాషలో పూర్తి చేశాడు.

**రెడ్డి రాజుల కాలంలో ఆలయాలు:**

రెడ్డి రాజుల కులదేవత మూలగూరమ్మ గుడి, ఫిరంగిపురం వీరభద్ర స్వామి ఆలయం, వినుకొండ రామలింగేశ్వరాలయం, శ్రీశైలంలో వీరశిరోమండపం, సర్పవరం వసంతరాయల మండపం, రాజమహేంద్రవరంలో నగరేశ్వరస్వామి, మార్కండేయ స్వామి ఆలయాలు, కోరుకొండ శ్రీరంగ రామాలయ మండపం రెడ్డిరాజుల కాలంలో నిర్మించారు.

## మాదిరి ప్రశ్నలు

**1. రెడ్డి రాజుల కులదేవత ఎవరు?**

ఎ) మూలగూరమ్మ బి) కాకతి

సి) కన్యకాపరమేశ్వరి డి)నగరేశ్వరి

సమాధానం: ఎ

**2. స్వతంత్ర రెడ్డిరాజ్య స్థాపకుడెవరు?**

ఎ) రాచవేమారెడ్డి బి) పెదకోమటి వేమారెడ్డి

సి) కాటయవేమారెడ్డి డి) ప్రోలయవేమారెడ్డి

సమాధానం: డి

**3. రెడ్డిరాజుల కాలంలో గ్రామాధిపతిని ఎలా పిలిచేవారు?**

ఎ) తలారి బి) కరణం

సి) రెడ్డి డి) పురోహితుడు

సమాధానం: సి

**4. అద్ధంకి నుంచి-కొండవీటికి రాజధానిని ఏ రెడ్డి రాజు మార్చాడు?**

ఎ) అనవోతారెడి బి) కోమటిరెడ్డి

సి) కాటయవేముడు డి) ప్రోలయవేమారెడ్డి

సమాధానం:ఎ

**5. రాజమహేంద్ర వరంలో మార్కండేయస్వామి ఆలయాన్ని ఎవరు నిర్మించారు?**

ఎ) సూరాంబిక బి) మల్లాంబిక

సి) రాచవేముడు డి) కాటయవేమారెడ్డి

సమాధానం:బి

**6 ఈ కాలంలో నాణేలను ఎలా పిలిచేవారు?**

ఎ) మాడలు బి) టంకాలు

సి) హొన్నులు డి) రాసులు

సమాధానం: బి

**7. రెడ్డిరాజుల కాలంలో భూమి కొలిచే సాధనం?**

ఎ) పెద్దతాడు బి) ఇనుపరాడ్డు

సి) గడ డి) అడుగులు

సమాధానం: సి

**8. రెడ్డి రాజుల కాలంలో ముఖ్య గణాధికారిని ఏ విధంగా పిలిచేవారు?**

ఎ) బారికాపులు బి) కవిలెసంప్రతులు

సి) పురోహితులు డి) వైణిక ప్రముఖులు

సమాధానం:బి

**9. అమరుక శతకానికి శృంగారదీపిక అనే పేరుతో వ్యాఖ్యానం చేసిన రెడ్డిరాజు?**

ఎ) రాచవేమారెడ్డి బి) కాటయవేమారెడ్డి

సి) పెదకోమటి వేమారెడ్డి డి) ప్రోలయవేమారెడ్డి

సమాధానం: సి

**10.కావ్యాలంకార చూడామణి రచయిత ఎవరు?**

ఎ) విన్నకోట పెద్దన బి) గౌరన

సి) మారన డి) మంచన

సమాధానం: ఎ

**11.శ్రీనాథ మహాకవి ఏ రెడ్డి రాజు ఆస్థానంలో విద్యాధికారిగా నియమితుడయ్యాడు?**

ఎ) ప్రోలయ వేమారెడ్డి బి) అల్లాడ వీర భద్రారెడ్డి

సి) పెదకోమటి వేమారెడ్డి డి) రాచవేమారెడ్డి

సమాధానం: సి

SAKSHI

# సామాజిక పరిస్థితులు

### రెడ్డి రాజుల కాలం నాటి పరిపాలన – సామాజిక పరిస్థితులు

ఆంధ్రదేశాన్ని పాలించిన ప్రసిద్ధ రాజ వంశాల్లో రెడ్డి రాజులు ఒకరు. కాకతీయుల అనంతరం సింహాచలం నుంచి విక్రమ సింహపురి (నెల్లూరు) వరకున్న తీరాంధ్రదేశాన్ని వంద ఏళ్లకు పైగా పాలించారు. సమకాలీన రాజులతో ఆంధ్రదేశాధీశ్వరులు అని పిలిపించుకున్నారు. వీరి కాలంలో సంగీతం, సాహిత్యం, నృత్యం, తెలుగు భాష సంస్కృతులకు మెరుగులు దిద్దారు.

రెడ్డి రాజుల మూల పురుషుడు కోమటి ప్రోలారెడ్డి. ఇతడి కుమారుడు ప్రోలయవేమారెడ్డి క్రీ.శ.1325లో అద్దంకిని రాజధానిగా చేసుకుని స్వతంత్ర్య రాజ్యాన్ని స్థాపించినట్లు స్థానిక చరిత్రలు తెలుపుతున్నాయి. ప్రోలయవేమారెడ్డి కుమారుడు అనపోతారెడ్డి క్రీ.శ.1354 నుంచి 1364 మధ్య కాలంలో రాజధానిని అద్దంకి నుంచి కొండవీటి దుర్గానికి మార్చాడు.

కుమారగిరిరెడ్డి కాలంలో తూర్పు ప్రాంతాన్ని విడదీసి రాజమహేంద్రవరాన్ని రాజధానిగా చేసి తన బావమరది కాటయ వేమారెడ్డికి ఇచ్చాడు. తరువాత రాజమండ్రిని అల్లాడ వీరభద్రారెడ్డి పాలించాడు.

### పరిపాలన విధానం

రెడ్డి రాజులు కాకతీయుల పరిపాలన విధానాన్ని అనుసరించారు. వీరి పాలన గురించి రాగి, శిలాశాసనాలు తక్కువ సమాచారాన్ని అందిస్తున్నాయి. అనవేమారెడ్డి వేయించిన వానపల్లి తామ్ర శాసనం అతడి దినచర్య గురించి వివరిస్తుంది. బద్దెన రాసిన నీతిసారం, ప్రౌఢకవి మల్లన్న రాసిన రుక్మాంగద చరిత్ర వంటి తెలుగు గ్రంథాలు కొంత వరకు రెడ్డి రాజుల పాలనను వివరిస్తున్నాయి. శ్రీనాథుడు రాసిన హరవిలాసం, భీమఖండం, కాశీఖండం గ్రంథాలు కూడా వీరి చరిత్రను తెలుపుతున్నాయి. కొమ్మన రాసిన శివలీలా విలాసం, కొరవి గోపరాజు రాసిన సింహాసన ద్వాత్రింశిక గ్రంథాలు ఆనాటి పరిపాలన సాంఘిక పరిస్థితులను వివరిస్తున్నాయి. ఐతే ఈ గ్రంథాలు రాజుల ఆదర్శ పరిస్థితులనే వర్ణిస్తాయి తప్ప, ఆచరణలో ఉన్న యధార్థ స్థితులను తెలుపవు. రెడ్డి రాజులు ప్రాచీన ధర్మశాస్త్ర గ్రంథాల ప్రకారం పాలన సాగించారు. హిందూ ధర్మ రక్షణే ప్రధానాంశంగా, మహ్మదీయుల దుష్పరిపాలనను ఎదిరించడానికి తిరుగుబాటు చేసినట్లు మనకు తెలుస్తోంది.

రెడ్డిరాజులు పాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని భూములు, సీమలు, నాడులు, స్థలాలు, గ్రామాలుగా విభజించారు. రాజ్యంలో పెద్ద విభాగం భూమి. కోటభూమి, శ్రీశైల భూమి వంటి వాటి గురించి శాసనాల్లో వివరణ ఉంది. భూమిని తిరిగి కొన్ని సీమలుగా, సీమలను నాయంకరాలుగా విభజించారు. రాజ్యంలో సీమలు ముఖ్యమైన విభాగం. ఇవి రెడ్డి రాజుల కాలంలో విశేష ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. ఈ విభాగం కాకతీయుల కాలంలో లేదు. ఉదాహరణకు కొండవీటి సీమ, వినుకొండ సీమ, బెల్లంకొండ, అద్దంకి, ఉదయగిరి, నెల్లూరు సీమలుగా ఏర్పడ్డాయి. నాడులు రాజ్యంలో సరిహద్దు విభాగాన్ని సూచిస్తాయి. నాడులను స్థలాలుగా, స్థలాలను గ్రామాలుగా విభజించారు. గ్రామ వ్యవహారాలను ఆయా గాంఢ్రు లేదా గ్రామ భటులు నిర్వహించేవారు. గ్రామానికి అధిపతి రెడ్డి. తరువాత కరణం, పురోహితుడు. కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, తెల్గికవి, మంగలి, తలారి, శెట్టి, చర్మకారుడు, చాకలి మొదలైన వారు గ్రామ పాలనలో ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయగాండ్రకు జీతాలకు బదులు భూములను మన్యాలుగా ఇచ్చేవారు. భట వృత్తిమన్యాలు, పన్నులేని గ్రామాలు, మిరాశీలు... వంటి పేర్లతో జీతాలుండేవి.

రాజ్యానికి సర్వాధికారి రాజు. అతడే ఉన్నత న్యాయాధీశుడు, రాజ్యం వంశపారంపర్యంగా సంక్రమిస్తుంది. పౌర సైనిక వ్యవహారాల్లో తుది నిర్ణయం రాజుదే. పరిపాలనలో రాజుకు సలహాలు ఇవ్వడానికి ప్రధాని, సేనాపతి, పురోహితుడు ప్రధాన పాత్ర వహించేవారు. పన్నెండు మంది మంత్రుల మంత్రి పరిషత్తు ఉన్నట్లు సమకాలీన గ్రంథాల ద్వారా తెలుస్తోంది. రాజు తరువాత ప్రధాన పాత్ర యువరాజుది. వీరి తరువాత రాజ్యపాలనలో భూకామందులు, సామంతులు, ఉన్నతోద్యోగులు ప్రధాన పాత్ర పోషించేవారు. భూకామందులు రాచభూములకు ప్రాతినిధ్యం వహిస్తూ పన్నులు వసూలు చేసేవారు. సామంత రాజులు ప్రజల నుంచి సుంకాలు వసూలు చేసేవారు. ఉన్నతాధికారులు ప్రభుత్వ జమాఖర్చులను సరిచూసేవారు. నీతి శాస్త్రం ప్రకారం రాజ్యానికి ముఖ్య గణాధికారి (అకౌంటెంట్) రత్నంలాంటి వాడని పేర్కొంది. రెడ్డి రాజుల కాలంలో ప్రధాన గణాధికారిని కవిలె సంప్రతులు అని పిలిచేవారు. రాయసం అనే మరో కోశాధికారి ఉండేవాడు. వీరు లేఖనాలు రాసేవారు.

### నేరాలు-శిక్షలు

రెడ్డి రాజుల కాలంలో న్యాయవ్యవస్థ గురించి సమకాలీన సాహిత్యం వల్ల తెలుస్తోంది. యాజ్ఞవల్క్య స్మృతి, నారదస్మృతి, విశ్వేశ్వరుడు రాసిన మితాక్షరి గ్రంథాల ఆధారంగా న్యాయవ్యవస్థ ఉండేది. మంత్రి మండలి సలహాతో రాజు న్యాయాధికారం చెలాయించేవాడు. న్యాయ సభను ధర్మసభ లేదా ధర్మాసనం అని పిలిచేవారు. న్యాయాన్ని చెప్పే సభ్యులను ధర్మసభ జనాలు అనేవారు. శిక్షలు కఠినంగా ఉండేవి. నేరాలు చేసిన వారికి అంగ విచ్ఛేదం, గానుగలో ఆడించి చంపడం, వీపుపై బరువైన గుండ్లు ఎత్తడం, పట్టకారుతో తొడపాశం పెట్టడం వంటి శిక్షలుండేవి. బ్రాహ్మణులకు మరణ శిక్ష లేదు. నేర నిరూపణకు దేవుడి ముందు బాగా కాగిన వేడినూనెలో చేతులుంచడం, ప్రమాణాలు చేయించడం, దేవుడి ముందు ఉన్న దీపాలను ఆర్పడం వంటి ప్రక్రియలుండేవి. సింహాసన ద్వాంత్రిసిక, రుక్మాంగద చరిత్ర, భోజ రాజేయం, శుక్రనీతిసారం వంటి గ్రంథాలు నేరాలు శిక్షల గురించి వివరిస్తున్నాయి. పన్నులు చెల్లించని వారిని నగర వీధుల్లో ఊరేగించడం, పెద్ద గుండును భుజంపై పెట్టి మోయించడం, కాళ్లకు సంకెళ్ల

SAKSHI

వేయడం వంటివి శ్రీనాథుడి రచనల ద్వారా తెలుస్తోంది.

### సాంఘిక పరిస్థితులు

ఈ కాలంలో శక్తి సామర్థ్యాలు తెలివితేటలను బట్టి అన్ని కులాల వారిని గౌరవప్రదమైన పదవుల్లో నియమించేవారు. బ్రాహ్మణులు అగ్రస్థానంలో ఉంటే ఛండాలుడు అట్టడుగున ఉండేవారు. కులవ్యవస్థ కొనసాగింది. బ్రాహ్మణులు తర్కం, వ్యాకరణం, షడ్దర్శనాలు, జ్యోతిషం, గణిత శాస్త్రాల్లో పాండిత్యం సంపాదించారు. వీరి పోషణకు రాజులు అగ్రహారాలు ఇచ్చేవారు. ఏ శుభకార్యం జరిగినా పురోహితుడి ప్రమేయం ఉండాల్సిందే. ''రెడ్డి రాజుల చరిత్రలో బ్రాహ్మణ శక్తి ఒక అపూర్వ విచిత్ర ఘట్టం. అది నభూతో నభవిష్యతి'' అని సురవరం ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఈ కాలంలో క్షత్రియులకు ప్రాధాన్యం లేదు.

వైశ్యులకు వర్తకమే ముఖ్య వృత్తి. కొండవీటి సీమలో వైశ్యుల్లో అవచితిప్పయశెట్టి, చామయ, తిప్పయ, అవచి దేవయ్య, వంటి వారు మంత్రులుగా, ఉన్నతోద్యోగులుగా పనిచేశారు. కొండవీడు, పెనుగొండ, వినుకొండల్లో వైశ్యుల ప్రాబల్యం అధికంగా ఉండేది. తిప్పయ శెట్టి పంజరం(పంజాబ్), గోవా, సింహళం, చైనా దేశాలకు నౌకావాణిజ్యం నిర్వహించారు. పంజాబ్‌నుంచి కర్పూరం, సింహళం నుంచి సుగంధ ద్రవ్యాలు, భూటాన్ నుంచి కస్తూరి, చైనా నుంచి పట్టుపీతాంబరాలు, టెహ్రాన్ నుంచి అందమైన బానిస స్త్రీలను ఈ కాలంలో దిగుమతి చేసేవాడు. ఇతర దేశాలకు నౌకా వ్యాపారం వల్ల అనేక నౌకా జీవన పరిభాషలు మన భాషలోకి ప్రవేశించడం విశేషం. క్రీ.శ. 1358లో అనవోతారెడ్డి (అనపోతారెడ్డి) నౌకా వ్యాపారుల సంరక్షణ కోసం అభయ శాసనం వేయించాడు. గంధం, కర్పూరం, ముత్యాలు, గుర్రపుజీనులు, రాగి, తగరం, సీసం, పట్టునూలు, కర్పూర తైలం వంటి వస్తువులు మోటుపల్లి రేవు నుంచి ఎగుమతులు, దిగుమతులు జరిగేవి. ఆంగ్లేయుల హస్తగతంతో ఆంధ్ర దేశ నౌకా వ్యాపారం సన్నగిల్లింది.

ఇక్కడి సమాజంలో అధిక శాతం ప్రజలు శూద్రులు. వ్యవసాయం వీరి ప్రధాన వృత్తి. శూద్రుల్లో రెడ్డి, కమ్మ, వెలమ, కులాలు ఏర్పడి రాజకీయాధికారాన్ని కైవసం చేసుకున్నాయి. తాంబూలం వీరి గౌరవ సూచకం. రేనాడు, పల్నాడు మెట్టభూముల్లో నివసించే ప్రజలు నిరాడంబరులు, అమాయకులు. ప్రజల్లో మూఢనమ్మకాలు అధికం. తిరునాళ్ల యాత్రా స్థలాలు, అసభ్యతకు ఆలవాలంగా ఉండేవి. శ్రీకాకుళం స్వామి, ద్రాక్షారామ తిరునాళ్లు ప్రసిద్ధి పొందాయి. శక్తి దేవతలకు జంతువులను బలిచ్చేవారు. కోడి పందాలు, జూదాలు, వీర పూజల గురించి శ్రీనాథుడు వర్ణించాడు. సతీసహగమనం ఉండేది. దేవదాసీలు, వేశ్యలకు గౌరవ స్థానం ఉండేది. సమాజంలో నైతిక విలువలు పతనమయ్యాయి.

SAKSHI

## పెద కోమటి వేమారెడ్డి( క్రీ.శ 1402-1420)

క్రీ.శ 1402లో పెదకోమటి వేమారెడ్డి కొమర గిరిరెడ్డిని ఓడించి కొండ వీటి సింహాసనాన్ని అధిష్టించాడు. రాజమహేంద్రవరం ఆధిపత్యం కోసం కాటయవేమారెడ్డి, పెదకోమటి వేమారెడ్డిల మధ్య వైరం కొన సాగింది. క్రీ.శ 1412లో పెదకోమటి వేమారెడ్డి రాజమహేంద్రవరంపై దాడిచేసి ఓడిపోయినట్లు కోరుమిల్లి శాసనం, కొమ్మన రచించిన 'శివ లీలా విలాసం' గ్రంథం ద్వారా తెలుస్తోంది. రెడ్డి రాజ్యాన్ని సమైక్య పరచాలని పెదకోమటి వేమారెడ్డి చేసిన కృషి ఫలించలేదు.

పెదకోమటి వేమారెడ్డి స్వయంగా కవి, పండితుడు, అలంకార శాస్త్రవేత్త, సంగీత శాస్త్రజ్ఞుడు. విజయనగర ఆస్థాన కవుల్లో ఒకడైన వామన భట్టబాణుడు పెదకోమటిని ఆశ్రయించాడు. ఇతని ఆస్థా నంలో శ్రీనాథుడు ఆస్థాన విద్యాధికారిగా పని చేశాడు. పెదకోమటి వేమారెడ్డి సాహిత్య చింతామణి అనే అలంకార శాస్త్రం, సంగీత చింతామణి అనే సంగీత శాస్త్ర గ్రంథాలను రచించాడు. వీటితో పాటు అమరుక కావ్యానికి 'శృంగార దీపిక' వ్యాఖ్యానం మొదలైన గ్రంథాలన్నీ సంస్కృత భాషలోనే పెదకోమటి రచించాడు.

రేచర్ల వెలమలు- రెడ్డి రాజులు కూడా సంస్కృత భాషనే ఆదరిం చారు. దీన్ని బట్టి తెలుగు భాష ప్రాధాన్యం సంతరించుకోలేదన్న విషయం తెలుస్తోంది. పెదకోమటి వేమారెడ్డికి 'సర్వజ్ఞ చక్రవర్తి' అనే బిరుదు ఉంది.

పెదకోమటి వేమారెడ్డి ఆస్థాన కవి అయిన వామనభట్టబాణుడు వేమ భూపాల చరితం(వీర నారాయణ చరిత్ర) రచించాడు. పెదకో మటి వైద్యశాస్త్రాన్ని పోషించాడు. బ్రాహ్మణులకు అనేక అగ్రహారాలు దానం చేశాడు. భూలోక ధన్వంతరి అని పేరుగాంచిన భాస్కరా చార్యునికి పొన్నెపల్లి, వేమవరం గ్రామాలను దానం చేశాడు. పెదకో మటి మంత్రుల్లో మామిడి సింగామాత్యుడు, సింగన మంత్రి ము ఖ్యులు. గుంటూరు జిల్లా ఫిరంగి పురంలో పెదకోమటి భార్య సూర మాంబ సంతానసాగరం అనే పెద్ద చెరువును తవ్వించింది. ఇదే గ్రామంలోని వీరభద్రస్వామి ఆలయానికి ఎదురుగా శిలాశాసనం చెక్కించింది.

## రాచవేమారెడ్డి( క్రీ.శ.1420-1424)

కొండవీటిరెడ్డి రాజుల్లో చివరివాడు పెదకోమ టివేమారెడ్డి కుమా రుడైన రాచవేమారెడ్డి సింహాసనం అధిష్టించాడు. రాచవేమారెడ్డి అసమర్థుడు. ఖజానాను నింపడానికి పురిటి సుంకం, పొయ్యిపై పన్నులు విధించాడు. ఇతని కాలం నాటికి రెడ్డి రాజ్యం క్షీణదశకు చేరింది.

పురిటి సుంకాన్ని చెల్లించడానికి నిరాకరించిన ఎల్లయ్య అనే బలిజ నాయకుడు రాచవేమారెడ్డిని ఆగ్రహంతో వధించాడని కొండవీటి దండ కవిత లేదా కైఫీయత్ ద్వారా తెలుస్తోంది. దాంతో కొండవీటి రెడ్డి రాజ్యం అంతమైంది. తర్వాత విజయనగర రాజులు, ఉత్తర దిశ నుంచి గజపతులు రాజ్యాన్ని ఆశ్రయించారు.

## మాదిరి ప్రశ్నలు

1. మాళవికాగ్నిమిత్రం అనే సంస్కృత నాటక రచయిత ఎవరు?
   ఎ) శ్రీనాథుడు బి) కాళిదాసు
   సి) అప్పయామాత్యులు డి) భాణుడు
2. 'చాటుకృతులు' అంటే ఏమిటి?
   ఎ) హాస్యగీతాలు బి) శతకాలు
   సి) రాజులను పొగిడే గీతాలు డి) నాటకాలు
3. 'వేమభూపాల చరిత్ర'ను ఎవరు రచించారు?
   ఎ) వామనభట్టబాణుడు బి) కాటయవేమారెడ్డి
   సి) శ్రీనాథుడు డి) పోతనామాత్యుడు
4. 'కైఫీయతులు' దేన్ని గురించి వివరిస్తాయి?
   ఎ) స్థానిక చరిత్రలు బి) నగర చరిత్రలు
   సి) న్యాయ పరిపాలన డి) గ్రంథాలయాలు
5. రెడ్డి రాజుల రాజ లాంఛనం ఏది?
   ఎ) ఎద్దు బి) సింహం
   సి) వరాహం డి) చేప
6. రెడ్డి రాజుల ప్రథమ రాజధాని ఏది?
   ఎ) రాజమహేంద్రవరం బి) పిఠాపురం
   సి) దేవరకొండ డి) అద్దంకి
7. 'ధర్మప్రతిష్ఠాపగురు' అనే బిరుదును ఏ రెడ్డి రాజుకుంది?
   ఎ) అనవోతారెడ్డి బి) కొమరగిరి రెడ్డి
   సి) ప్రోలయవేమారెడ్డి డి) పెదకోమటి వేమారెడ్డి
8. ఏ రెడ్డిరాజు తన రాజధానిని అద్దంకి నుంచి కొండవీటికి మా ర్చాడు?
   ఎ) అనవోతారెడ్డి బి) ప్రోలయవేమారెడ్డి
   సి) కొమరగిరిరెడ్డి డి) పెదకోమటి వేమారెడ్డి
9. కొండవీటి దుర్గాన్ని నిర్మించిన రెడ్డిరాజు ఎవరు?
   ఎ) కొమరగిరిరెడ్డి బి) పెదకోమటివేమారెడ్డి
   సి) అనవేమారెడ్డి డి) అనవోతారెడ్డి
10. లకుమాదేవి ఎవరి ఆస్థాన నృత్యకారిణి?
    ఎ) ప్రతాపరుద్రుడు బి) కొమరగిరిరెడ్డి
    సి) సర్వజ్ఞసింగ భూపాలుడు డి) దేవరాయ-2
11. శ్రీకాళహస్తి దేవాలయంలో పాతాళగణపతిని ప్రతిష్టించిన గుహను ఎవరు నిర్మించారు?
    ఎ) ప్రోలయవేమారెడ్డి బి) కొమరగిరిరెడ్డి
    సి) అవచితిప్పయశెట్టి డి) కాటయవేమారెడ్డి
12. కర్పూర వసంత రాయుడు అనే బిరుదు ఏ రెడ్డిరాజుకుంది?
    ఎ) కొమరగిరి రెడ్డి బి) కాటయవేమారెడ్డి
    సి) అనవేమారెడ్డి డి) పెదకోమటిరెడ్డి

SAKSHI

**13. సర్వజ్ఞచక్రవర్తి అనే బిరుదు ఎవరికుంది?**

ఎ) అనవోతారెడ్డి  బి) పెదకోమటి వేమారెడ్డి

సి) కొమరగిరిరెడ్డి  డి) కాటయవేమారెడ్డి

**14. పెదకోమటిరెడ్డి ఆస్థాన కవి ఎవరు?**

ఎ) వామనభట్టభాణుడు  బి) పోతనామాత్యుడు

సి) ఎర్రాప్రగడ  డి) శ్రీనాథుడు

**15. సంతానసాగరం అనే పెద్ద చెరువును ఎవరు తవ్వించారు?**

ఎ) రాణీరుద్రమదేవి  బి) లకుమాదేవి

సి) సూరమాంబ  డి) కాటయవేమారెడ్డి

**16. ఖజానాను నింపడానికి ఏ రెడ్డిరాజు పురిటి సుంకాన్ని, పొయ్యిలపై పన్నులు విధించాడు?**

ఎ) కొమరగిరి రెడ్డి  బి) అనవేమారెడ్డి

సి) రాచవేమారెడ్డి  డి) కాటయవేమారెడ్డి

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | బి | 2 | సి | 3 | ఎ | 4 | ఎ | 5 | ఎ |
| 6 | డి | 7 | సి | 8 | ఎ | 9 | డి | 10 | బి |
| 11 | సి | 12 | ఎ | 13 | బి | 14 | ఎ | 15 | సి |
| 16 | సి | | | | | | | | |

SAKSHI

# కాకతీయుల తదనంతర రాజవంశాలు

## ముసునూరివంశం

క్రీ.శ. 1323లో మహమ్మదీయుల దాడితో కాకతీయ సామ్రాజ్యం పూర్తిగా అంతరించింది. ఘియాసుద్దీన్ తుగ్లక్ కుమారుడు జునాఖాన్ (మహమ్మద్ బిన్ తుగ్లక్) ఓరుగల్లును ముట్టడించి, ప్రతాపరుద్రుడ్ని బందీగా పట్టుకున్నాడు. కాకతీయుల రాజ్యాన్ని ఢిల్లీ సుల్తానత్‌లో కలుపుకున్నాడు. ఓరుగల్లుకు సుల్తాన్‌పూర్ అనే పేరు పెట్టి, ముస్లిం పాలకుడ్ని నియమించాడు. దీంతో ఆంధ్రదేశం తొలిసారిగా మహమ్మదీయుల పాలనలోకి వెళ్లింది. ఈ పరిస్థితుల్లో ముస్లిం సైన్యాలు ఆంధ్ర దేశంలో పెద్ద ఎత్తున దోపిడీ, విధ్వంసాలు సాగించారు. పిఠాపురం సమీపంలోని కందరాడలో ముసునూరి ప్రోలయనాయకుని విలస తామ్రశాసనంలో మహమ్మదీయులు సాగించిన దురాగతాలు వర్ణించారు.

డబ్బుకోసం ధనవంతుల్ని హింసించేవారు. స్త్రీలను చెరబట్టారు. దేవాలయాలను కూలగొట్టారు. పూజా విగ్రహాలను ధ్వంసం చేశారు. బ్రాహ్మణుల మతకర్మలను నిరోధించారు. వారి అగ్రహారాలను లాక్కొని, గ్రామాల నుంచి తరిమేశారు. వ్యవసాయ పంట పొలాలను నాశనం చేసి రైతులను నానా విధాలుగా హింసించారు. కల్లుతాగాలి, స్వచ్ఛంద విహారం చేయాలి, బ్రాహ్మ ణులను చంపాలి. డబ్బు, భార్య మొదలైన విషయాల్లో నాది అనే భావం ఉండకూడదని శాసించారు. ఇలాంటి అధర్మపాలన అంతం చేసి త్రిలింగ దేశాన్ని రక్షించడానికి ముసునూరి ప్రోలయ నాయకుడు, ముసునూరి కాపయ నాయకులు నాయకత్వం వహించారు. ఆంధ్ర దేశ చరిత్రలో ఇదొక ముఖ్య ఘట్టంగా చెప్పుకోవచ్చు.

### ప్రోలయ నాయకుడు:

ముసునూరి వంశస్థుల తొలిచరిత్ర అంతగా తెలీదు. వీరు కమ్మ కులస్థులు. వీరి వంశకర్త పోతన నాయకుడు. అతడికి పోచ, దేవ, కామ అనే ముగ్గురు కుమారులు. వేంగీ విషయానికి (మండలం) నాయకుడైన పోచ నాయకుని కుమారు, ప్రోలయ నాయకుడు అతి పరాక్రమశాలి. ఇతడి కాలం క్రీ.శ. 1325 – 1332. గోదావరి తీరంలోని మన్య ప్రాంతమైన రేకపల్లి దుర్గం ఇతడి కార్యకలాపాలకు ముఖ్యకేంద్రం.

కాకతీయుల 75 మంది నాయంకర్ల సంతతివారు ప్రధానంగా అద్దంకి వేమారెడ్డి, రేచర్ల సింగమనాయుడు, కొప్పుల ప్రోలయ నాయకుడు తన పినతండ్రి కుమారుడైన కాపయనాయకుడు ప్రోలయ నాయకుడి స్వాతంత్ర్య సిద్ధికోసం సహకారం అందించారు. రేకపల్లి దుర్గాన్ని రాజధానిగా చేసుకొని, ఆంధ్రా–కోస్తా మండలా ల్లోని ముస్లింల పాలన నుంచి విముక్తి చేశాడు. కాపయనాయకుని పోలవరం శాసనం ప్రకారం ఇతడికి అవక్ర విక్రమ యశస్యంభావ్య, బాహార్గలుడు బిరుదులున్నట్లు తెలుస్తోంది.

### కాపయనాయకుడు:

ప్రోలయ నాయకుడి మరణానంతరం కాపయ నాయకుడు క్రీ.శ. 1332లో ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కర్నాటక హోయసాల మూడో బల్లాలుడు సాయంతో ఓరుగల్లు కోటను ముస్లింల నుంచి స్వాధీనం చేసుకున్నాడు. కాపయ నాయ కుడు క్రీ.శ. 1337లో ఓరుగల్లును ఆక్రమించి ఆంధ్రదేశాధీశ్వర, ప్రఖ్యాతాంధ్ర సురత్రాణుడనే బిరుదులు పొంది ఆంధ్ర దేశానికి అధిపతయ్యాడు. కాపయ నాయకుడు సాధించిన రాజకీయ ఐక్యత ఎంతోకాలం నిలవలేదు. ఈ సమయంలో అధికార కాంక్ష, స్వార్థంతో కొంతమంది సామంతులు స్వతంత్ర రాజ్యాలు స్థాపించారు. ఓరుగల్లులో ముసునూరి నాయకులు, అద్దంకిలో ప్రోలయ వేమారెడ్డి, రాచకొండలో రేచర్ల పద్మనాయకులు, కొండవీడులో రెడ్లు, పిఠాపురంలో కొప్పుల వెలమలు, స్వతంత్ర రాజ్యాలు స్థాపించారు. దీంతో ఆంధ్రదేశ ఐక్యత మరోసారి చీలిపోయింది.

బహమనీ రాజ్య స్థాపనలో అల్లా ఉద్దీన్– హసన్ గంగూకు కాపయనాయకుడు సాయం చేసినట్లు ఫెరిస్తా రచనల ద్వారా తెలుస్తోంది. బహమనీలు తనకు రక్షణగా ఉంటారని కాపయ నాయకుడు భావించాడు. అయితే ఈ ఆలోచన పని చేయలేదు. తుదకు తన రాజ్య విస్తరణలో హసన్‌గంగూ ఓరుగల్లుపై దండెత్తి కాపయ నాయకుడిని ఓడించాడు. విధి లేక కాపయ నాయకుడు గంగూకు కౌలసదుర్గాన్ని (నిజామాబాదు) ఇచ్చి సంధి చేసుకున్నాడు. బహమనీ సుల్తాన్ మొదటి మహమ్మద్ షా కాలంలో గోల్కొండను ఇచ్చి ఇంకోసారి సంధి కుదుర్చుకున్నాడు. ఇదే అదను చూసుకొని రేచర్ల వెలమలు అనపోతా నాయకుడు కాపయనాయకుడిపై ఎదురు తిరిగాడు. రేచర్ల వెలమలకు – కాపయ నాయకుడికి మధ్య 1367–68లో భీమవరం దగ్గర యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో కాపయ నాయకుడు మరణించాడు. కాపయనాయకుడి పాలనా కాలమంతా బహమనీ, రేచర్ల వెలమలతో పోరాటానికే సరిపోయింది. ఆ విధంగా ముసునూరి వంశం అంతమైంది.

## రాచకొండ – దేవరకొండ వెలమలు

మహమ్మదీయులను ఎదుర్కొని ఆంధ్రదేశంలో రేచర్ల వెలమ వీరులు రాచకొండ రాజ్యాన్ని స్థాపించారు. వీరినే పద్మనాయకులంటారు. రాచ కొండ, దేవరకొండ రాజధానులుగా పాలించారు. వీరిది రేచర్ల గోత్రం. రాచకొండ నల్గొండ జిల్లాలో, దేవరకొండ మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నాయి. రేచర్ల వంశ మూల పురుషుడు బేతాళ రెడ్డి. వీరి జన్మస్థలం పిల్లలమర్రి (ఆయనగల్లు). ఈ వంశంలో సింగమనేడు ప్రసిద్ధుడు. రేచర్ల రుద్రుడు, రేచర్ల ప్రసాదిత్యనాయకుడు, కాకతి గణపతి దేవుని కాలంలో విశేష సేవలందించారు. కాకతీయ రుద్రమదేవికి విశేష సహాయం అందించిన రేచర్ల ప్రసాదిత్యుడు కాకతీయ రాజ్య

SAKSHI

స్థాపనాచార్య అనే బిరుదు పొందాడు. ఇతడి మనుమడు దాచానేడు ప్రతాపరుద్రుని సేనానిగా ఉండేవాడు. దాచానేడు కుమారుడు సింగ మనాయకుడు. ఇతడు ముసునూరి కాపయ నాయకత్వాన-ముస్లిం లపై దాడి జరిగినపుడు అతడికి సహకరించాడు. కానీ కాపయ నాయ కుడికి సామంతుడుగా ఉండటం ఇష్టంలేక భీమవరం యుద్ధంలో కాపయ నాయకుడ్ని సింగమ నాయకుడు, అనపోతనాయకుడు కలిసి ఓడించారు. సింగమ నాయకుడు జల్లిపల్లి కోటను ముట్టడించినపుడు అక్కడి సోమవంశ క్షత్రియుల చేతిలో మరణించాడు.

సింగమనేని పుత్రుడు అనపోత నాయకుడు. ఇతడు రాచకొండ రాజ్య నిర్మాత. తండ్రి మరణానికి కారకులైన జల్లిపల్లి సోమ క్షత్రియు లను ఓడించాడు. రెడ్డి రాజులతో పోరాడి శ్రీశైలం వరకు రాజ్య విస్తరణ చేశాడు. బహమనీ సుల్తానులతో స్నేహం చేసి క్రీ.శ. 1369లో జరిగిన భీమవరం యుద్ధంలో కాపయనాయకుడిని వధించి ఓరుగల్లు ను ఆక్రమించాడు. ఆంధ్రదేశాధీశ్వర, ఖడ్గనారాయణ, గాయగో వాళ, హిందూరాయ, సురత్రాణ బిరుదులు పొందినట్లు రేచర్ల వెలమల చరిత్రను వివరించే వెలుగోటి వారి వంశావళి పేర్కొంటోంది. అన పోత నాయకుడు-భువనగిరి, రాజుకొండ, సింగపురం, ఓరుగల్లులు జయించాడు. సోదరుడైన మాదానాయుడిని దేవరకొండ పాలకు డుగా నియమించాడు.

కుమారసింగ భూపాలుడు అనపోతానాయని కుమారుడు కుమార సింగ భూపాలుడు క్రీ.శ. 1383 - 1399 వరకు పాలించాడు. కళ్యాణి దుర్గాన్ని జయించి కళ్యాణ భూపతి అనే బిరుదు పొందాడు. ఇతని తర్వాత రెండో అనపోతానాయుడు మాదా నేడు బహమనీలకు సాయం చేశారు.

**ముమ్మడి సింగ భూపాలుడు (1430 - 1475):**

ఇతడు కళింగ గజపతుల సాయంతో బహమనీలను ఎదిరించాడు. కానీ ఫలితం దక్కలేదు. తుదకు రేచర్ల వెలమలు విజయనగర రాజు లను ఆశ్రయించి అక్కడ ఉన్నతోద్యోగులుగా చేరారు.

**రేచర్ల వెలమల సాహిత్య పోషణ**

వీరు వీరులే కాదు, గొప్ప సాహిత్య పోషకులు. క్రీ.శ. 1383 నుంచి పద్మ నాయక రాజ్యాన్ని పాలించిన కుమార సింగభూపాలుడికి సర్వజ్ఞ బిరుదు ఉంది. ఇతడు రచయిత, గొప్ప సాహిత్య పోషకుడు. రెండో సింగ భూపాలుడిగా పిలుస్తారు. మొదటి అనవోతా నాయుడి కుమా రుడు. సంస్కృతంలో రసార్ణవ సుధాకరం అనే అలంకార శాస్త్రం, సంగీత సుధాకరం అనే నాట్య గ్రంథం, కందర్ప సంభవం అనే బాణం, కువళ యావళి అనే సంస్కృత నాటకం రచించాడు. సంగీత సుధాకరం, సారంగదేవుడి సంగీత రత్నాకరానికి వ్యాఖ్యానం రాశాడు. రెండో సింగభూపాలుడి కొలువులో గొప్ప పండితులుండేవారు.

చమత్కార చంద్రిక రాసిన విశ్వేశ్వరకవి, అమరకోశానికి వ్యాఖ్య రాసిన బొమ్మకంటి అప్పయామాత్యుడు, శాకల్యభట్టు, శాకల్య అయ్యె లార్యు ఉండేవారు. కువళయావళి సంస్కృత నాటకానికి రత్నపాంచా లిక అనే పేరు కూడా ఉంది. రెండో సింగభూపాలుడి కుమారుడు మాదానాయకుడు రామాయణానికి రాఘవీయం అనే వ్యాఖ్యం రచిం చాడు. రేచర్ల వెలమల సంస్థానంలో నాగనాథుడు మదన విలాస భాణం అనే సంస్కృత నాటకం రాశాడు. నాగనాథుడు మొదటి అనపోత నాయుడి ఆస్థానంలో ఉండేవాడు.

రెడ్డి, వెలమ రాజుల మధ్య అనుసంధాన కర్తగా శ్రీనాథుడు పని చేశాడు. సర్వజ్ఞ సింగభూ పాలుడి ఆస్థానం సందర్శించాడు. ఆంధ్ర మహా భాగవత రచయిత బమ్మెర పోతనామాత్యుడు, సింహాసన ద్వాత్రింశిక రచించిన కొఱవి గోపరాజు, నవనాథ చరిత్ర రచించిన గౌరన వంటి పండితులందరూ ఈకాలం వారే. వెలమ రాజులు ఆంధ్ర భాషా సాహిత్యానికి ఎంతో సేవ చేశారు.

SAKSHI